01ATP11F_01ATP11F.qxd 11-12-2023 PM 11:19 Page 1


అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# ఉపాధ్యాయుడు మల్లేష్ ఆత్మహత్య యత్నం బాధాకరం

## - జగన్ మోసాల వల్లే ఆత్మహత్య - అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు




ఉపాధ్యాయుడు మల్లేష్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న కాలవ శ్రీనివాసులు

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని అనంతపురం జిల్లాలోని పాల్తూరు పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు బోయ మల్లేష్ ఆత్మహత్యయత్నానికి పాల్పడడం చాలా బాధాకరమని అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉపాధ్యాయుడు బి.మల్లేష్‌ని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఓపిఎస్‌ని పునరుద్ధరణ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించాడన్నారు. జగన్ ప్రభుత్వం ఇటీవల జిపిఎస్ పథకానిన తీసుకురావడం ప్రభుత్వ ఉద్యోగులను మోసగించడమే అని విమర్శించారు. మానసిక ఆవేదనతో సిపిఎస్‌ని రద్దు చేయకపోవడం ప్రతి నెల ఒకటో తేదిన జీవితాలు రాకపోవడంతో మనస్తాపం చెంది ఉపాధ్యాయుడు ఐదు పేజీల ఉత్తరం రాసి ఆత్మహత్యయత్నానికి పాల్పడడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఈ విషయంపట్ల ముఖ్యమంత్రి జగన్ స్పందించి ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంచెప్పారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీనివాసులుతోపాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, ఏపి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, కమ్మూరు నాగరాజు తదతర టిడిపి నాయకులు పరామర్శించారు.

# అర్జీలను పరిశీలించి పరిష్కారం చూపించాలి

## -జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రీదేవి, ఆర్డీఓ గ్రంది వెంకటేష్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 335 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను సత్వరమే నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వుండరాదన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. పెండింగ్ వున్న అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా రీ ఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై వుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ లా నేస్తం పథకం ప్రారంభం

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి




వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి , చెక్కు అందచేస్తున్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి సోమవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి 2023-24 సంవత్సరానికి రెండవ విడతగా వైఎస్ఆర్ లా నేస్తం పథకం కింద ఆర్థిక సహాయంగా అర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లోకి బటన్ నొక్కి జమ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో పాటు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ ప్రమీల, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ మంజుల, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఉమాదేవి, డిఎల్‌డిఓ ఓబులమ్మ, జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి శ్రీనివాసులు, జూనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ లా నేస్తం రెండవ విడత కింద 95 మంది లబ్దిదారులకు 26.80 లక్షల లబ్ది జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ యువ న్యాయవాదులకు తొలి మూడు సంతవ్సరాలు అండగా వుంటూ వారికి ఊతమిస్తూ వైఎస్ఆర్ లా నేస్తం పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరుగుతోందన్నారు. 95 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు 5 వేల రూపాయల చొప్పున స్టైఫండ్ చొప్పున 2023 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలలకు సంబంధించి ఒక్కొక్కరికి 30 వేల చొప్పున 26.80 లక్షల లబ్దిని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జయ చేయడం జరిగిందన్నారు. అనంతరం జెడ్‌పిఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ లానేస్తం కింద రాష్ట్రంలో కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన జూనియర్ న్యాయవాదులకు వారి వృత్తిలో నిలదొక్కుకునేలా మూడేళ్ల పాటు ప్రోత్సాహకంగా ప్రతి నెలా 5 వేల చొప్పున ఏడాదికి 60వేలరూపాయలు, మూడేళ్లకు 1.80 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లా విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అనంతరం లబ్దిదారులకు 26.80 లక్షల రూపాయల మెగా చెక్‌ను వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి తొలిప్రాధాన్యత - ఎస్‌పి




స్పందన ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి , స్వాధీనం చేసుకున్న మట్కాస్లిప్‌లు, నగదును చూపుతున్న అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా నలు మూలల నుండి విచ్చేసే ప్రజల సమస్యల పరిష్కారానికి తొలిప్రాధాన్యత ఇవ్వాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలకు 40 అర్జీలను ఎస్‌పి స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, వారి సమస్య లను సంబంధిత పోలీస్ స్టేషన్‌ల అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్క రించి న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి తో దిశ డిఎస్‌పి కె.వి.ఆర్.ప్రసాద్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిఐ సతీష్, స్పందన ఎస్ఐ వెంకటేశులు సిబ్బంది పాల్గొన్నారు.

**మట్కా, ఇసుక అక్రమ రవాణపై దాడులు :** సెబ్ అధికారులు హిందూపురం సెబ్ స్టేషన్ పరిధిలో మట్కా నిర్వహిస్తున్న నాగరాజు అనే వ్యక్తి ఇంటిపై దాడులు నిర్వహించి 72 స్లిప్‌లు, రూ.24,030ల నగదును స్వాధీనం చేసుకొని హిందూపురం స్టేషన్ పోలీసులకు అప్పగించినట్లు జిల్లా పోలీస్ అధికార వర్గాలు తెలిపాయి. అలాగే తనకల్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ సోమవారం తెల్లవార్జుఆమున అక్రమంగా తరలిస్తున్న 2 ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా 8 టన్నుల ఇసుక, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి ముద్దాయిని తనకల్లు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు హిందూపురం పరిధిలో ఒక ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి 60 కర్ణాటక మద్యం పాకెట్లు సీజ్ చేశారు. తూముకుంట చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా, ఇద్దరు ముద్దాయిల వద్ద నుండి 60 పాకెట్ల కర్ణాటక మద్యం పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు. మడకశిర సెబ్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి వద్ద నుండి 40 కర్ణాటక మద్యం పాకెట్లు, పెనుకొండ సెబ్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి వద్ద నుండి 26 కర్ణాటక మద్యం పాకెట్లు, సికెపల్లి స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి వద్ద నుండి 22 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసులు ఎన్‌డిపిఎల్ నమోదు చేసినట్లు తెలియజేశారు.

# కార్యాలయాన్ని వీడని ఫెవికాల్ వీరుడు

## - ఆ తహశీల్దార్ కార్యాలయ అధికారి రూటే సపరేటు - బదిలీ అయినా కొద్ది రోజుల్లోనే ప్రత్యక్షం
## - రెవెన్యూ సిబ్బందికి మండల స్థాయి అధికారి వత్తాసు - ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి



నల్లచెరువు తహశీల్దార్ కార్యాలయం

**కదిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :**

అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న తహశీల్దార్ కార్యాలయ అధికారికి మండల స్థాయి అధికారి వంతపాడితే ఎమవుతుంది ? ఇష్టారాజ్యమై మరింత చలరేగిపోతారు. మరిన్ని అ క్రమాలకు పాల్పడుతారు. ప్రశ్నించేవారినే బెదిరిస్తారు. వారి బాటలో మరికొందరు నడుస్తారు. ఆ వ్యస్థలో ఆరాచకం రాజ్యమేలుతుంది. నల్లచెరువు మండల తహశీల్దార్ కార్యాలయంలో ఇదే తంతు జరుగుతోంది. కారా ్యలయ అధికారిపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆ శాఖలోని సిబ్బంది ఆయన తీరుపై విసుగు చెందారు. మరో వైపు వరుస కథనాలు ప్రచురితమయ్యాయి అయినా క్రమశిక్షణ చర్యలు ఉండడం లేదు. దీంతో అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారి దర్జాగా విధుల్లో కొనసాగుతున్నారు. బాధ్యతగా చర్యలు చేపట్టాల్సిన మండల స్థాయి అధికారి వెనుక వేసుకురావడంతో ఆయన తీరు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతున్నట్లు పెద్దఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

రెవెన్యూ అధికారి రూటే సపరేటు..... ఎవరు ప్రశ్నిస్తారో చేసిన తప్పులకు సహకరిస్తారో అలాంటి వారిని కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న అధికారి ముందే పసిగడతారు. వారి దగ్గరకు వెళ్లి నటనతో తనేమి తప్పులు చేయలేదని మీకు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తానని మీరు చెప్పే పనులు చకచకా చేసి పెడతానని నల్లచెరువు కార్యాలయంలోనే పోస్టింగ్ ఉండేటట్లు చూడాలని తనదైన శైలిలో బ్రతిమాలడుకుంటాడు. దీంతో ప్రజా ప్రతినిధులు ఎమీచేయలేని పరిస్థితుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారి సహకరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు ఇంకేముందిలే అన్న తరహాలో రెవెన్యూ అధికారి రూటే సరేటుగా ఉన్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

బదిలీ అయిన కొద్ది రోజుల్లోనే ప్రత్యక్షం.... ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ అధికారులను మభ్యపెట్టి తనమాటే శాసనంగా చేసుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు. ఎవరైనా కింది స్థాయి సిబ్బంది ప్రశ్నిస్తే వారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ మండల స్థాయి అధికారులకు పిర్యాదు చేస్తానని బెదిరింపులకు దిగుతున్నట్లు సమాచారం. చేసేదేమిలేక ఆశాఖలోని కింది స్థాయి సిబ్బంది సతమతమవుతున్నారు. గాండ్లపెంట, కలెక్టరేట్‌లకు బదిలీపై వెళ్లినా వలుకుబడితో నల్లచెరువు కార్యాలయంలో ప్రత్యక్షమవుతారు. బదిలీపై వెళితే అయన బాధితులు ఎక్కడ రాద్దాంతం చేస్తారోనన్న సందేహం రెవెన్యూ అధికారిలో వెంటాడుతున్నది. కొందరి దగ్గర అందినకాడికి డబ్బులు దోచుకున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. అయితే వారి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వెంటాడుతున్నారు. సమస్యలు పరిష్కారం కాని ఒకరిద్దరికి డబ్బులు ఇచ్చేసినట్లు సమాచారం. మరికొందురు బాధితులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారంగా ఉంది.

ఆ అధికారికి మండల స్థాయి అధికారి వత్తాసు... కార్యాలయంలోని కొందరు వీఆర్వోలు ఇతర సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారి తీరు వ్యవహరిస్తున్న విధానం పట్ల మండల స్థాయి అధికారికి మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆ అధికారిని వెనుక వేసుకొస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. మూడు రోజుల క్రితం ఆర్డీఓ వంశీక్రిష్ణ కార్యాలయానికి చేరుకుని సిబ్బందిని విడివిడిగా ప్రశ్నించినట్లు సమాచారం. కొందరు సిబ్బంది వాస్తవాలను తెలియచెప్పాలని ఉన్నా మండల స్థాయి అధికారి మందలించినట్లు సమాచారం. ఆర్డీఓ వెళ్లిన తరువాత మరోసారి సిబ్బంది అధికారికి మొరపెట్టుకున్నారు. ఒక్కరు చేసే తప్పిదాలకు అందరం ఇబ్బంది పడుతున్నామని ఈ విషయంపై చొరవ తీసుకోవాలని కొంత మంది సిబ్బంది విజ్ఞప్తి చేసినట్లు సమాచారం

ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి... నల్లచెరువు రెవెన్యూకార్యాలయంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యల తీసుకుని బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు.

# కలుద్దాం..కలుపుకు పోదాం ప్రారంభం

## - బీరేపల్లిలో పార్టీ శ్రేణులతో వేణురెడ్డి




బీరేపల్లిలో నాయకులతో వేణురెడ్డి , వినతిపత్రం పరిశీలిస్తున్న దృశ్యం

**హిందూపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో వైసిపిని మరింత పటిష్టంగా చేసేందుకు కలుదాం..కలుపుకుపోదాం అనే వినూత్న కార్యక్రమాన్ని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికభర్త, ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి ప్రారంభించారు. సోమవారం మండలంలోని బీరేపల్లి గ్రామంనుండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బీరేపల్లిలో సర్పంచు అప్పిరెడ్డి, పార్టీ ఇతర నాయకుల నివాసాలకు వెళ్లి వారి మధ్య వున్న అభిప్రాయ బేదాలను పరిష్కరించి ఒక్క తాటిపై తెచ్చేందుకు వేణురెడ్డి ప్రయత్నాలు చేపట్టారు. హిందూపురంతో పాటు రాష్ట్రంలో వైసిపి గెలుపొంది జనన్నను మళ్లీ సిఎం చేసేందుకు మనమంతా కలిసి పనిచేయాల్సిన అవసరం వుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, మార్కెట్ యార్డువైస్‌ఛైర్మన్ మహేంద్రనాథ్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ గిరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన శివాలయాలు

**తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

పట్టణంలోని శివాలయాలు సోమవారం భక్తులతో పోటెత్తాయి. కార్తీకమాసం చివరి నాల్గవ సోమవారం పురస్కరించుకుని పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని ఆలయం ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి భక్తులు పాలాభిషేకం చేశారు. అనంతరం అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు స్వామివారిని కాలభైరవుని అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులతో ఆలయం పోటెత్తింది. అర్చకులు ఆలయ ఆవరణలో పలువురిచేత శ్రీకేదారనోములను భక్తిశ్రద్ధలతో చేయించారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆలయ కమిటీ ఛైర్మన్ పివిఎస్ ఆంజనేయులు, సభ్యులు రమేష్, అంబటి రాఘవేంద్రారెడ్డి, హరిప్రసాద్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అనంతరం హాజరైన వారికి తీర్థప్రసాదాలను వితరణ చేశారు. పలువురు భక్తులు ఆలయం ఆవరణలో వున్న రావిచెట్టు, వేపచెట్టుకు పూజలు చేశారు. డిఎస్‌పి గంగయ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయం ఆవరణలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీచింతల వేంకటరమణస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయం, శ్రీసత్యనారాయణస్వామి ఆలయం, శ్రీలలితాదేవి ఆలయం, శ్రీరమణమహర్షి ఆశ్రమం తదితర ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు పెన్నానది, శ్రీరమణమహర్షి ఆశ్రమంలో వనభోజనాలు చేశారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని కాలభైరవునిగా అలకంరించిన దృశ్యం



శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

## నాగిరెడ్డిపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఉమా

బ్రహ్మసముద్రం డిసెంబర్ 11 ప్రభాతవార్త,


బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ దృశ్యం

మండలంలోని నాగిరెడ్డి పల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తెలుగుదేశం మండల కన్వీనర్ శ్రీరాములు అధ్యక్షతన మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్న కార్యక్రమంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం ఇన్చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడుకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ హామీల కరపత్రాలను ప్రజలకు అందించి వైసీపి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు బాగుపడాలి,నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు వివరించారు.ప్రతిఒక్కరూ గతంలో జరిగిన అభివృద్ధిని గమనించి ప్రజలు తెదేపాకు ఓటువేసి గెలిపించాలని అన్నారు.వైసీపి పాలనలో రోడ్లు గుంతల మయం అయ్యాయని ప్రజలకు పన్నుల భారంలో ప్రజల నడ్డి విరిచి పన్నులు వసూలుకు పాల్పడుతూ శాశ్వతమైన అభివృద్ధిని పక్కనపెట్టి ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్న వైసీపిని 2024లో గద్దెదింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రధనస్సులో వైద్యం అందించిన డాక్టర్

బ్రహ్మసముద్రం డిసెంబర్ 11 ప్రభాతవార్త,


వైద్యం అందిస్తున్న డాక్టర్ రాజేష్‌కుమార్

మండల కేంద్రంలో ప్రాథమిక అరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజేష్‌కుమార్ మిషన్ ఇంద్రదనస్సు కార్యక్రమంను ప్రారంభించి చిన్నపిల్లలకు ప్రత్యేక వైద్యం అందించారు ప్రతిఒక్కరూ గ్రామాలలో చిన్నపిల్లల అరోగ్యం పట్ల శ్రద్దవహించి తగిన వైద్యం అందించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది పాల్గోన్నారు

## పిల్లలపల్లిలో జడ్‌పిహెచ్‌యస్ స్కూల్ మంజూరు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 11 ప్రభాతవార్త,

మండలంలోని పిల్లలపల్లి గ్రామంలోవున్న పాథమికోన్నత పాఠశాల మాత్రమేవుండేది గొంచిరెడ్డిపల్లి,ముప్పలకుంట,ముద్దలాపురం.బొమ్మగానిపల్లి తదితర గ్రామాల విధ్యార్థులు టెన్త్ చదవాలంటే కళ్యాణదుర్గం,బ్రహ్మసముద్రంకు వెళ్లేవారు విధ్యార్థుల కష్టాలను గుర్తించిన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నదాదికారులతో మాట్లాడి జడ్‌పిహెచ్ పాఠశాలను మంజూరుకు కృషిచేశానని తెలిపారు

## పారదర్శకంగా సామాజిక తనిఖీ నిర్వహించండి-ఎంపిపి

బ్రహ్మసముద్రం డిసెంబర్ 11 ప్రభాతవార్త,


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

పారదర్శకంగా సామాజిక తనికీ నిర్వహించాలని ఎంపిపి అన్నారు.మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 2022-2023 సంవత్సరంకుగాను మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాది హామి పతకం ద్వారా చేపట్టిన పనులకుగాను 10కోట్ల8అక్షలా64వేల195రుపాయల పనులను సామాజిక తనికీద్వారా ఖర్చుచేసి నిధులలో గ్రామస్థాయిలో పనులను పరిశీలించి అవకతవకలకు పాల్పడిన వాటిని గుర్తించడంలో భాగంగా సామాజిక తనికీ యస్అర్‌పి వెంకటేశ్‌నాయక్ సిబ్బందితో పమీక్షా సమావేశంలో భాగంగా చేయవల్సి పనులను వివరించారు.అనంతరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సర్పంచ్,ఎంపిటీసి గ్రామపెద్దల సమక్షంలో గ్రామసభ నిర్వహించి గ్రామాలలో టాంటాం వేయించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఏపిఓ అవినాష్,జేయి జయప్రకాష్,తదితరులు పాల్గోన్నారు

## పడమటి కోడిపల్లి,ఎరడికెరలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

బ్రహ్మసముద్రం డిసెంబర్ 11 ప్రభాతవార్త,

మండలంలోని పడమటి కోడిపల్లి,ఎరడికెరలో వికసిథ్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏఓ నందకిషోర్ మాట్లాడుతూ ప్రజలు కేంద్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపలాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రతిఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగివుండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమంలో బాగంగా వచ్చిన వాహనాలలో కళాకారులు డప్పుతో ప్రజలకు వివరించి వీడియోలు ప్రజలకు చూపించారు.ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గోన్నారు.

## ఇతర ఆస్థులను మేము ఆక్రమించుకోలేదు....

కణేకల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు..

మేము అక్రమాలు చేయలేదని, ఇతర ఆస్థులను ఆక్రమించుకోలేదని రైతులకు కానీ, ప్రజలకు కానీ, కుచ్చుటోపిలు పెట్టలేదని టిడిపి మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ ఎస్.కె.మల్లి కార్జున పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. నిన్నటి రోజు మా గ్రామానికి చెందిన ఎర్రిస్వామిరెడ్డి సోషియల్ మీడియా, వార్తల్లో వచ్చిన వీడియోలను చూసి స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మేము ఇతరులకు కుచ్చుటోపిలు పెట్టి ఉంటే ఏ దేవాలయంలోనైనా ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మరీ మీరు కూడా సిద్దంగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు 24ఎకరాలు ఆస్థులు అమ్ముకున్నామని, కానీ ఒక్క ఎకరా భూమిని కూడా కొనలేదని దీని గురించి గ్రామంలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. మాపై లేనిపోని నింధలేసి అబండాలుమోపడం సరైన పద్దతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నాయకుడు కాలవ శ్రీనివాసులు పై అనుచిత వాఖ్యలు చేయడం సరైన పద్దతి కాదన్నారు. ఆయన్ను మాట్లాడే అర్హత మీకు లేదని పేర్కొన్నారు. మేము అలాంటివి చేసి ఉంటే మీరు నిరూపిస్తే మా ఆస్తిని దేవాలయంకు రాసిచేస్తామని, శాశ్వతంగా ఊరు వదిలి పోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, కే, వెంకటేశులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆంజిబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు పంట పొలాల పరిశీలనకు కేంద్ర బృందం రాక...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

వర్షాభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడానికి నేడు కేంద్ర బృందం మండలంలో పరిశీలనకు వస్తున్నట్లు తహాసీల్దార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేడు మధ్యాహ్నం 2గంటల నుండి వేపరాల చెరువు, హగరినది, ఆవుదట్ల, జుంజురాంపల్లి,మారంపల్లి, బాగినాయకహాల్లి, 74ఉడేగోళం గ్రామాల్లో పర్యటించడం జరుగుతుందన్నారు. దెబ్బతిన్న పంట పొలాలను సందర్శిస్తారన్నారు. మారెంపల్లి,బొమ్మక్కపల్లి గ్రామాల్లో పొలాల నందు రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారన్నరు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## విరాళం వితరణ

డి.హిరేహళ్ డిసెంబరు 11 ప్రభాతవార్త


విరాళం ఇస్తున్న ఎంపీటీసీ మొండి మల్లికార్జున

ఈశ్వరస్వామి దేవాలయం మరమ్మతులకు విరాళం అందించిన మొండి సోదరులు చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున, న్యాయవాది మొండి నాగరాజు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. డి.హిరేహళ్ మండలం సోములాపురం గ్రామానికి చెందిన ఈశ్వరస్వామి భక్తమండలి సభ్యులు యు.మోహన్‌రెడ్డి, ఏ.హనుమంతరెడ్డి, గంగాధర్ స్వామి ఎంపీటీసీ బ్రదర్స్‌ను కలిసి విరాళం కోరడంతో వారు లేదన కుండా రూ.11వేలు ఇచ్చారు. అడిగిన తక్షణం కాదనకుండా దేవాలయం మరమ్మతులకు విరాళం ఇవ్వడంతో దాతలైన అన్నదమ్ములను ఈశ్వరస్వామి భక్త మండలి సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## కాపీ కొట్టిందని విద్యార్థిని కొట్టిన టీచర్

### -మనస్థాపంతో నైల్‌పాలిష్ తాగిన విద్యార్థిని

చిలమత్తూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త


మాట్లాడుతున్న విద్యార్థిని

10వ తరగతి విద్యార్థిని హైస్కూల్‌లోనే నైల్‌పాలిష్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల కేంద్రంలోని కెజిబివి కస్తూరిగాంధీ హాస్టల్‌లో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. 10వ తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్లాన్‌లో భాగంగా నిర్వహించే పరీక్షల్లో కాపీ కొట్టిందని తోటి విద్యార్థులు చెప్పడంతో నోట్స్ తీసుకుని టీచర్ ఆఫీస్‌లోకి వెళ్లింది. దీంతో మనస్థాపానికి గురైన విద్యార్థిని నైల్‌పాలిష్ తాగింది. ఇది గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థినిని హుటావుటిన హిందూపురం ప్రభుతాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా వుంది.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె....

కణేకల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రభుత్వాలకి తెలిపేందుకు నోటిసు ఇస్తున్నామని సీపీఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా కోరి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీతో వేతనాల పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్ర్యాడ్యుయేట్ అమలు చేయాలని మినీ సెంటర్లన్నీ మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. మీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఐదు లక్షల రూపాయలు పెంచాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12 నుండి నిరవతిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా సమ్మె నిర్వహిస్తున్నట్లు సమ్మె నోటీసు పత్రాలను తహాసీల్దార్ రజాక్‌వలి, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎస్సై దుగ్గిరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## అన్నదాన సమితికి పాత్రలు అందించిన అంజినమ్మ....

కణేకల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


పాత్రలు అందిస్తున్న అంజినమ్మ...

మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు చెరువు కట్ట దగ్గర వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితికి అన్నదానం కోసం నిర్వహించేందుకు మూడు పాత్రలను అన్నదాన సమితి కమిటి వారికి అంజినమ్మ బహుకరించారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అంజినమ్మ దేవుని మీద భక్తితో విశ్వాసంతో పాత్రలను అందించినట్లు తెలిపారు. అంజినమ్మకి అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు సర్వశెట్టి సాయి, ఏకాంబరం, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు సరిగా అందజేసేలా చర్యలు తీసుకోవాలి

శెట్టూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త


తహాశీల్దారుకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండలంలో ఉన్నటువంటి చౌకధాన్యపు డిపోలలో ప్రజలకు అందిస్తున్న నిత్యవసర రేషన్ సరుకులు సరైన తూకాలతో ఇవ్వట్లేదని బిజెపి నేతలు తహాశీల్దారుకు విన్నవించారు. సోమవారం వారు మాట్లాడుతూ.. రేషన్ సరిగా ఇవ్వని రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇస్తున్న గరిబ్ కళ్యాణ్ యోజన పథకాన్ని మరో 5 సంవత్సరాలు పొడిగిస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, అదే విధంగా ప్రతి చౌకధాన్యపు దుకాణం దగ్గర, రేషన్ సరుకులు పంపిణీ చేసే ప్రతి వాహనం మీద దేశ ప్రదాని నరేంద్రమోదీ చిత్రాన్ని వేసే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసే వినతిపత్రాన్ని, శెట్టూరు భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు వెంకటరమణ స్వామి, పార్టీ సీనియర్‌నాయకులు డియన్ నంజుండరావు, కిసాన్‌మోర్చా జిల్లా నాయకులు నాగరాజు, కార్యకర్తలు, నగేష్, సోమవారం శెట్టూరు మండల తహాశీల్దారు కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో తహాశీల్దారు ఫణికుమార్‌కి వినతిపత్రం అందించారు. తహాశీల్దారు ఫణికుమార్ సానుకూలంగా స్పందించి డీలర్లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## శివాలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలు

లేపాక్షి, డిసెంబర్ 11 ప్రభాతవార్త


కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని పలు శివాలయాల్లో కార్తీక దీపోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకుని బిసలమానేపల్లి మల్లేశ్వరాలయంలో, కల్లూరులో కపిలేశ్వరాలయం, లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం, పెద్దచెరువు శివాలయం, చోళసముద్రం చౌడేశ్వరిఆలయం, సిరివరం అన్నపూర్ణేశ్వరి దేవాలయాలతో పాటు పలు ఆలయాల్లో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బిఎల్‌ఓలకు అవగాహన సదస్సు


కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కన్యకా పరమేశ్వర ఆలయంలో బిఎల్‌ఓలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు గుంతకల్లు ఇఆర్‌ఓ ఆర్డిఓ ముఖ్య అతిథిగా పాల్గొని 2024 ఎన్నికలు జరిగే ఎన్నికలకు 6ఎ, 7ఎ, 8 ఫారాల గురించి బిఎల్‌ఓలకు తెలియజేశారు. అందులో భాగంగా తహశీల్దారు ఓబులేసుకూడా మండలంలోఉండే ఓటరునమోదు కార్యక్రమం, తీసివేసేది, డోర్ నెంబర్లు లాంటివి తప్పకుండా చేయాలని బిఎల్‌ఓలకి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు హుస్సేన్‌పీరా, సీనియర్ అసిస్టెంట్ శర్మ, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టలలో ట్విస్టులే.. ట్విస్టులు..

### - ఓటరు ఉన్నా.. ఓటు హక్కు వద్దన్నట్లు ఫేక్ ఆన్‌లైన్ దరఖాస్తు

శెట్టూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండలంలో ఫేక్ దరఖాస్తుల పేరుతో ఓటర్ల తొలగింపుపై ఓటర్ల ఆందోళన చెందుతున్నారు. ఓటరు అనుమతి లేకుండానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారంటూ తొలగించారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని చెబుతున్నారంటూ.. సంబంధిత అధికారులపై మండి పడుతున్నారు ఓ టర్లు. ఇందులో భాగంగా శెట్టూరు మండల ఐదుకల్లు, యాటకల్లు గ్రామాలలో ఓటరు అనుమతి లేకుండానే ఫేక్ దరఖాస్తుతో తొలగించారంటూ ఓటర్లు మండిపడుతున్నారు.

**ఐదు కల్లు, యాటకల్లులో ఓటర్ల తొలగింపుపై మండిపడ్డ టీడీపీ నాయకులు :** ఐదుకల్లు గ్రామంలో దాదాపు 21 మంది ఓటర్ల పేర్లు తొలగించడంపై ఓటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఐదుకల్లు గ్రామంలోని టిడిపి నాయకులు భాస్కర్, మాజీ సర్పంచు రామాంజినేయులు, మండల మాజీ కన్వీనర్ గురుప్రసాద్, ప్రధాన కార్యదర్శి కరిడిపల్లి రంగప్పలతో కలిసి ఓటర్ల తొలగింపుపై తహశీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ల తొలగింపు ఎలా చేశారంటూ ప్రశ్నించారు. వెంటనే తొలగించిన ఓటర్లను నమోదు చేసుకోవాలని లేని పక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు.

## అయ్యప్పమాలదారులకు భిక్ష ఏర్పాటు చేసిన టిడిపి నాయకులు

లేపాక్షి, డిసెంబర్ 11 ప్రభాతవార్త


అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్న మాలదారులు, టిడిపి నాయకులు

మండలంలోని కొండూరు సమీపంలో వెలసిన బొమ్మన్న ఆలయ ప్రాంగణంలో విరాందావ్వరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు అయ్యవ్పమాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ ధార్మిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారనడానికి అయ్యప్పమాలదారులకు భిక్ష ఏర్పాటు చేయడమే అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షులు అంబికా లక్ష్మినారాయణ, గ్రీన్ పార్క్ నాగరాజు, మండల టిడిపి కన్వీనర్ జయప్ప, బేవనహళ్లి ఆనంద్, సర్పంచు సిద్దార్థ, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, స్థానిక నాయకులు శ్రీరామప్ప, సిద్ధలింగప్ప, డీలర్ నంజుండప్ప, అశ్వర్థ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్‌పై అవగాహన

లేపాక్షి, డిసెంబర్ 11 ప్రభాతవార్త


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ, ఎస్ఐలు

మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, ఎస్ఐ గోపిలు బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు తమ గ్రామాల నుండి కళాశాలకు వచ్చే సమయంలో ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వెంటనే లేపాకి ఎస్ఐ గోపికి ప్రత్యక్షంగా గానీ ఫోన్ ద్వారాగాని వెంటనే తెలియచేయాలన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే ఆకతాయిలపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధంగా వున్నామన్నారు. అదేవిధంగా బాలికలు విద్యార్థులతో చనువుగా వుండరాదన్నారు. బాలికలకు ఇష్టంలేని వివాహాలు చేయాలని తల్లిదండ్రులు బావిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకరాలన్నారు. ఏ విషయంలో కూడా బాలికలు భయపడవద్దని ప్రతి సమస్యకు తాము పరిష్కార మార్గం చూపుతామని సిఐ, ఎస్ఐలు విద్యార్థులకు సూచించారు.

## ఫుట్‌బాల్ విజేత పులమతి జట్టు

లేపాక్షి, డిసెంబర్ 11 ప్రభాతవార్త


ఫుట్‌బాల్ విజేతలు

విరాందావ్వరం ఎంజిఎం ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆర్డీటి జిల్లా స్థాయి అండర్-18 ఫుట్‌బాల్ విభాగంలో పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందినట్లు పిడి రామాంజినేయులు తెలిపారు. ఆర్డీటి జిల్లా స్థాయి అండర్-18 విభాగంలో ఫుట్‌బాల్ పోటీల్లో పలు జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోటీల్లో హిందూపురం జట్టు, లేపాక్షి జట్టు తలపడ్డాయి. ఈ పోటీల్లో లేపాక్షి జట్టు విజయం సాధించింది. ఈ జట్టులో పులమతి ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు వుండడం విశేషం. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఫుట్‌బాల్ అధ్యక్షులు దేవి అనిల్‌కుమార్, కార్యదర్శి సలీం, ఆర్డీటి ఫుట్‌బాల్ లీక్ కో ఆర్డినేటర్ కిషోర్, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు లోక్‌నాథ్, పులమతి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రామాంజినేయులు, సీనియర్ క్రీడాకారులు, పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

హిందూపురం టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

త్రైత సిద్ధాంత ప్రభోదాసేవాసమితి హిందూ జ్ఞానవేదిక ముదిరెడ్డిపల్లి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జీతాత్మ ఆత్మ పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వల్ల మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సమాజంలో వున్న కుల, మతాలకు రూపం ఆపడానికి ప్రజల మధ్య వున్న అసమానతలను తొలగించడానికి సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజల్లో దైవభక్తిని పెంపొందించడానికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోద సమితి హిందూ జ్ఞానవేదిక ముదిరెడ్డిపల్లి కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ, చంద్రశేఖర్, గణేష్, మునీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ వస్తేనే సంక్షేమం

హిందూపురం టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త


డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వేణురెడ్డి

2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పాలన కొనసాగుతుందని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డి అన్నారు. సోమవారం హిందూపురం రూరల్ మండలం సంతేబిదనూరు సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవరత్నాల పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో వుండగా చేపట్టిన ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకుని అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో నవరత్నాలను తీసుకొచ్చారని దీని ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో లబ్ది చేకూరిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రూరల్ మండల కన్వీనర్ రాము, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో పాపం ఊబిలో ఇరుక్కున్న ఆవు

### - రక్షించేవారు లేక రెండు రోజులుగా మూగ జీవి నరకయాతన

కంబదూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త:


ఊబిలో ఇరుక్కున్న ఆవు

కంబదూరు చెరువు సమీపంలో కొత్తపల్లికి వెళ్లే రోడ్డులో ఒక మూగ జీవి (ఆవు) చెరువు గుంతలోని ఊబిలో చిక్కుకొని నరకయాతన అనుభవిస్తోంది, రక్షించే వాళ్లు లేకపోవడంతో మూగ జీవి కాలు విరిగి విగత జీవిగా పడి ఉంది.ఈ దృశ్యాన్ని చూసిన కొంతమంది కన్నీటి పర్యంతమయ్యారు.ఈ విషయమై యజమాని నాగభూషణంను అడగగా మేత కోసం వచ్చిన ఆవు ఊబిలో పడిందని తెలిపారు.రెండు రోజుల నుంచి ఆవును బయటికి తీసేందుకు ఎంత ప్రయత్నం చేసినప్పటికీ తన వల్ల కావడంలేదని బాధను వ్యక్తం చేశాడు.సంబంధింత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## చిరుత దాడులతో భయం భయం బెంబేలెత్తుతున్న గొర్రెల కాపరులు

### - కొండ ప్రాంతాలను వదిలి జనవాసంలోకి వస్తున్న చిరుతలు

కంబదూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త:


చిరుత దాడిలో మృతి చెందిన గొర్రె,మీడియాతో మాట్లాడుతున్న గొర్రెల కాపరి, చిరుత దాడిలో గాయపడిన మేకను మీడియాకు చూపిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గొర్రెల కాపరులకు చిరుతదాడులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.రోజు దినచర్యలో భాగంగా గొర్రెల కాపర్లు మూగ జీవాలను మేతకు తీసుకోళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు.వివరాల్లోకి వెలితే కంబదూరు దుర్గం దుర్గం కొండ,చాకిలిరేవు,రైల్వేగేటు సమీపంలో ఉన్న చెట్ల పోదలలో నాలుగు చిరుతలు సంచరిస్తున్నట్లు సోమవారం గొర్రెల కాపరులు మీడియాకు తెలిపారు.కొద్దిరోజుల క్రితం కుల్లాయప్ప,సాయి అనే గొర్రెల కాపరులకు సంబంధించిన నాలుగు గొర్రెలను చిరుత హతమార్చి రెండు గొర్రెలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందని అన్నారు.చిరుత గొర్రెలపై దాడి చేస్తున్న సమయంలో చిరుత గొర్రెల కపరిపై దాడికి ప్రయత్నించిందని అయితే ఆయన పారిపోవడంతో చిరుత నుండి ప్రాణాలతో బయటపడినట్లు చెప్పుకోచ్చారు.ప్రధానంగా రాత్రి సమయంలో చురుతలు కొండ ప్రాంతాన్ని వదిలి గ్రామాల్లోకి వస్తున్నాయని ప్రజలె తెలియజేస్తున్నారు.రెండు రోజుల కిందట పాత సినిమా థియేటర్ వద్ద ప్రజలకు చిరుత కంటపడినట్లు వారు తెలిపారు.అంతేకాకుండా ఒక కుక్కను ఎత్తుకెళ్లి హతమార్చినట్లు తెలియజేశారు.మూగజీవాలను మేతకు తీసుకోళ్లాలంటే తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నామని బాధను వ్యక్తం చేశారు.చిరుత దాడుల వలన ఆర్థింగా నష్టపోయామన్నారు.ఈ విషయం పలుమార్లు అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని వారు చెప్పారు.ఇప్పటికైన అటవీ శాఖ అధికారులు చిరుతలను వేరే ప్రాంతాలకు తరలించాలని వేడుకుంటున్నారు.

## ప్రజా సంఘ నాయకులకు ఇంటి స్థలాలు కేటాయించండి

### - ఎస్సీ,ఎస్టీ జేఏసి అధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

కంబదూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రజా సంఘ నాయకులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కంబదూరు మండలం ఎస్సీ,ఎస్టీ జేఏసి దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో మండల తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ గారిని కోరడన జరిగిందని అయితే ఆయన ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాబా రమేష్,ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

03ATP11_03ATP11.qxd 11-12-2023 PM 11:23 Page 1



# లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోతే రైతులను ఆదుకునే ఆలోచనే లేదు

## - సీపీఐ ఆధ్వర్యంలో ప్రతిపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో ధ్వజం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నేతలు



సమావేశానికి హాజరైన వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు

అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్తబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోయారని వీరిని ఆదుకునే ఆలోచన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి లేకుండా పోయిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ మండి పడ్డారు. ఈ మేరకు సోమ వారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో తుఫాను, కరువు నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆ పార్టీ జిల్లా, సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జగదీష్ సహా జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి మ ల్లికార్జున, జనసేన జిల్లా ఉపా ధ్య క్షులు జయరామ్‌రెడ్డి, ఎఐఎప్టియు జిల్లా కార్యదర్శి యేసు రత్నం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈసందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. రాష్ట్రం లో 80 లక్షల ఎకరాల సాగు బూమి ఉండగా 49 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, తీవ్ర కరువు నేపథ్యంలో 20 లక్షల ఎకరాల్లో అప్పటికే విత్తనం వేయకుండా క్రాప్ హాలిడే ప్రకటించారని విచారం వ్యక్తం చేశారు. జగన్ సీఎం అయ్యాక అతి వృష్టితో 3 సంవత్స రాలు అనావృష్టితో మిగిలిన కాలమంతా రైతులు నష్టాలే చవిచూ స్తున్నా రని అసహనం వ్యక్తం చేశారు. జాఫర్ మాట్లాడుతూ.. కరువు నేపథ్యంలో రాష్ట్ర మంతా దయనీయ పరిస్థితి ఉందని ఎక్కడా ప్రజా ప్రతినిధులు తిరిగిన దాఖలాలు లేవని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకిచ్చే రైతు భరోసా 13వేల రూపా యలను తానే ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నాడని సీఎం జగన్‌పై మండి పడ్డారు.

# క్రీస్తు మార్గం అనుసరణీయం

## - ముద్దలాపురంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

కూడేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయమని, శాంతి సమానత్వం ఎదుటి వారికి సహాయం అందించడం అనేది బైబిల్ చూపించిన చక్కటి మార్గాలని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం కూడేరు మండలం ముద్దలాపురం గ్రామంలోని చర్చిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ముందుగా క్రైస్తవులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనం తరం క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. చర్చి పెద్దలకు కేకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రేమ, దయ, శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. అవధుల్లేని త్యాగాన్ని జీసస్ జీవితం నేర్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో చర్చి ఫాస్టర్స్, ఎంపిపి నారాయ ణరెడ్డి, వైస్ ఎంపిపి సుబ్బమ్మ, పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రామచం ద్రారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దేవేంద్ర, సర్పంచులు ధనుంజయ, హనుమంతరెడ్డి, నాగమ్మ, నాయకులు మంజునా థ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, తోపుదు ర్తి రామాంజినేయులు, బోయ నరేష్, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్దయర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా నష్టపోయిన ప్రతి పంటకు ఎకరాకు 50వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని వాస్తవంగా సాగులో ఉన్న కౌలు రైతులకు పరిహారం చెల్లించాలి. బ్యాంకు రైతులు అప్పులు మాఫీ చేయాలి. ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించి రోజు కూలీ 600 రూపాయలు ఇ వ్వాలని కోరుతూ, జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడ్డాయి. ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నెలలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ కంది పత్తి ఆముదం జొన్న మొక్క జొన్న తదితర పంటలు పూర్తిగా నష్టపోయాయి. జిల్లాలోని మొత్తం 31 మండలా లుగాను 28 మండలాలు కరువు మండలాలుగా రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 31న ప్రకటించింది. పంట నష్టపరిహారం అంచనాల కోసం ఈ నెల 14న జీవో నెంబర్ 5 విడుదల చేసింది. ఇందులోని నిబంధనలను రైతులకు ఉపశమనం కలిగించే విధంగా లేకపోగా తీవ్ర నష్టం చేసేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మం డల కార్యదర్శి ఎం.పోతులయ్య, జిల్లా కమిటీ సభ్యులు బి.చంద్రశేఖర్‌రెడ్డి సుబ్బిరెడ్డి, నరసింహ, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వడ్డే చంద్రమ్మ మృతదేహానికి నివాళులర్పించిన వైకాపా నాయకుడు వడ్డే లింగమయ్య



వడ్డే చంద్రమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న వడ్డే లింగమయ్య

అనంతపురం రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి గ్రామ పంచాయితీ ఎన్ఆర్ కాలనీకి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు వడ్డే సుబ్బన్న భర్య వడ్డే చంద్రమ్మ సోమవారం ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతి చెందిన విషయంను పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మల్లెల పుష్పవతి లింగమయ్య స్థానిక నాయకులతో కలిసి వడ్డే చంద్రమ్మ మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంవారు కుటుంబసభ్యులను పరామర్శించి,కుటుంబ సభ్యులకు తోపుదుర్తి కుటుంబం, వైకాపా పార్టీ అండగా ఉంటుందని కుటుంబా సభ్యులకు భరోసా కలిపించారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యరక్తలు తదితరులు పాల్గొన్నారు.

### నారాయణమ్మ మృతదేహానికి నివాళులర్పించిన వైకాపా నాయకులు



వడ్డే రమేష్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి గ్రామ పంచాయితీ ధర్మబిక్ష కాలనీకి చెందిన వడ్డే నారాయణమ్మ ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతి చెందిన విషయంను పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మల్లెల పుష్పవతి లింగమయ్య స్థానిక నాయకులు బండి రవికుమార్,సంజయ్,వడ్డే సురేష్‌లతో కలిసి వడ్డే నారాయణమ్మ మృత దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంవారు కుటుం బసభ్యులను పరామర్శించి,కుటుంబ సభ్యులకు తోపుదుర్తి కుటుంబం, వైకా పా పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసాకలిపించి అనంతరం దహన సంస్కారాలకు మృతురాలి కుమారుడు వడ్డే రమేష్‌కు రూ. 5వేలు ఆర్థిక సహాయంనుఅందజేశారురు.ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యరక్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత సాధారణ వైద్య అండ్ కంటి శిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో ఈ రోజుగ్రీన్‌కో గ్రూపు సంస్థ తమ యాక్సిస్ వింద ఫామ్స్ (ఎంపిఆర్ డ్యాం) ప్రైవేట్ లిమి టెడ్ పరిధి గ్రామమైన కలగల్ల గ్రామంలో గ్రీన్‌కో ఫౌండే షన్ ద్వారా ఉచిత సాధారణ వైద్య అండ్ కంటి శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా రోగులకు మందులు, కళ్లజోడులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డా.భార్గవి, ఆప్తాల్మిక్ టెక్నిషియన్ జాన్ క్రిస్టోఫర్, గ్రామ సర్పంచు, సైట్ ఇన్‌చార్జ్ దుర్గాప్రసాద్, సైట్ హెచ్ ఆర్ వెంకట కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో స్థాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులకి 2, 3, 4 స్థానాలు



పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న స్థాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో 2, 3, 4 స్థానాలు వైవసం చేసుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల డైరెక్టర్లు సి.కరుణా కర్‌బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్, పాఠశాల పిఇటి ఇ.వన్నూరు స్వామి పాల్గొన్నారు. పాఠశాలలో చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించడం జరిగింది. విద్యార్థులు తమ చక్కటి ఆటతీరును ప్రదర్శించి పోటీల్లో విజేతలుగా నిలిచారు. కె.వరుణ్, ఎన్.కౌశిల్ రెండవ స్థానాన్ని, ఎం.గణేష్, ఎస్.శివకుమార్, జి.శ్రీకాంత్, బి.సుదర్శన్, 3వ స్థానా న్ని, బి.మణిచరణ్, ఎం.మనోజ్‌కుమార్ 4వ స్థానానలను కైవసం చేసుకున్నారు. అలాగే గెలుపొందిన విద్యార్థులను తమ తోటి విద్యార్థులు, అధ్యాపక బృందం అభినందించారు. చదవు పట్లే కాకుండా క్రీడల పట్ల కూడా తమ పిల్లలను స్టేట్ మీట్స్‌కు ఉపాధ్యాయ బృందమే దగ్గరుండి తీసుకెళ్తున్నందుకు తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

### 19న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ కమిటీషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 19న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు డిఈఓ వి.నాగరాజు, జిల్లా సైన్స్ అధికారి యు.బాలమురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యం ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుచున్న విద్యార్థులు తయారు చేసిన సైన్స్, గణితానికి చెందిన ప్రాజెక్స్ సైన్స్ ఫెయిర్‌లను ప్రదర్శింపబడుతుందన్నారు. కావున జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహింపబడుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్, కస్తూర్బా మోడల్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల సైన్స్, గణిత ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు మార్గదర్శనం కల్పించి ప్రతి పాఠశాల నుంచి మూడు ప్రాజెక్టులను మెయిన్‌కు సంబంధి వీడియోలను, డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యర్కమాన్ని సంబంధిత ఉప విద్యాశాఖ అధికారులు, జిల్లా సైన్స్ అధికారి పర్యవేక్షించాలన్నారు.

### టీచర్లపై వేదింపులు ఆపాలి - ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఉపాధ్యాయులపై అనునిత్యం జరుగుతున్న వేధింపులు ఆపాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనాలు అందకపోవడం, సిపిఎస్ రద్దు చేయలేదనే కారణంగా అనంతపురం జిల్లాకు చెందిన ఒక ఉపాధ్యాయుడు ఆత్మహత్య యత్నానికి పాల్పడడం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితులు రావడానికి ప్రభుత్వ వైఖరే కారణమన్నారు. ఇప్పటి వరకు రైతుల ఆత్మహత్యలు, చేనేతల ఆత్మహత్యలు మాత్రమే ప్రజలు చూశారని ఇక నుంచి ఉపాధ్యాయుల ఆత్మహత్యలు కూడా చూసే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కన్నులు తెరవాలని ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించి వారిపై జరుగుతున్న వేదింపులను ఆపాలని చెప్పారు. లేకపోతే తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు అక్కడి కెసిఆర్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పిన విధంగా ఇక్కడ కూడా జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

### కుళ్లాయప్పకు జాతీయ నంది పురస్కారం



కుళ్లాయప్పను సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన చెక్కభజన గురువు బి.కుళ్లాయప్పకు తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ స్ఫూర్తి నంది పురస్కారం ప్రముఖుల చేతులు మీదుగా శ్రీకృష్ణదే వరాయల కళాక్షేత్రంలో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థా పక చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోగ్రామ్ కుమార్, గంగిశెట్టి రమేష్, సుబ్రహ్మణ్యం, బ్రహ్మశ్రీ పంతుల వెంకటేశ్వర్లు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నంది పుష్కర అవార్డు గ్రహీత కుళ్లాయప్ప మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు వరించినందుకు చాలా సంతోషంగా ఉందని కళారంగంలో రాణిస్తున్నందుకు ప్రోత్సాహాన్ని అందించాలనుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదండ రామ చెక్కభజన వ్యవస్థాపకులు మేకల కుళ్లాయప్ప, రాఘవ, బండారు నగేష్ తదితరులు పాల్గొ న్నారు.

### సీతారాముల దేవాలయం నిర్మాణానికి విరాళం

#### - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి



విరాళం అందజేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని యల్లనూరు మండలం బొప్పేపల్లి గ్రామంలో శ్రీసీతారాముల దేవాలయం పునఃనిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజే శారు. గడపగడపకు ఇచ్చిన మాట ప్రకారం దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డికి బొప్పేపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# డిసెంబర్ 27న తలపెట్టిన మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం డిసెంబర్ 11 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించానలి రాష్ట్ర వ్యాప్త దశలవారి ఆందోళనల్లో భాగంగా ఈ రోజు అనంతపురము మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి జగన్మోహన్‌రెడ్డి మాటనిలు పుకోవాలన్నారు. కార్మికుల్ని పర్మినెంట్ చేసేంత వరకూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులని పర్మినెంట్ చేయకపోయినా వారిని ప్రభుత్వ ఉద్యోగులంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదన్నారు. ఒకేరం గంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో వ్యత్యాసం తీసుకొచ్చి కార్మికులలో రెండూ చీలికలు తీసుకొచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే అన్నారు. కరోనా విపత్తులో పనిచేసి మరణించిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు చిల్లించాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవుల ఎన్కాష్మెంట్ సత్వరం విడుదల చేయాలని వెంటనే జిపిఎఫ్ ఖాతాలు తెరవాలన్నారు. క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18500 సాంఘిక భద్రత కల్పించాలన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 2011 సం, బకాయి ఉన్న ఈపీఎఫ్ సొమ్ము ఖాతాల్లో జమచేయాలని 60 సం,లు పూర్తి అయిన అనారోగ్యంతో బాధపడుతున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు. తదితర డిమాండ్లతో డిసెంబర్ 27నుండి సమ్మె నిర్వ హిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికా ర్జున, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్, సహాయ కార్యదర్శి నాగరాజు, జిల్లా సమితి సభ్యులు శివకృష్ణ, రామాంజి నేయులు, ప్రసాద్, రామానాయుడు, దేవమ్మ, ఎర్రప్ప, అసేన్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సిపి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమం

## - పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సిఎంగా జగనన్నే కొనసాగాలి - వై ఏపి నీడ్స్ జగన్‌లో ప్రజాప్రతినిధులు.



కురుకుంటలో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బిసి నాయకుడు ధనుంజయ యాదవ్

అనంతపురం రూరల్,డిసెంబర్11ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైఎస్సార్‌సిపి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేరయాని ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,మండల కన్వీనర్ కె.రాధమ్మ ధనుంజయ యాదవ్,లక్ష్మిరెడ్డి,మాజీ ఎంపిటిసి కిరణ్‌కుమార్‌రెడ్డి, ముస్లీం మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ,కో ఆప్షన్ సభ్యులు ముస్తాఫా,ఉప సర్పంచ్ మాధవరెడ్డి, పేర్కొన్నారు. సోమవారం అనంత రూరల్ మండలం కురుకుంటలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సార్‌సిపి జెండాను ఎగరవేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్ మో హన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి జగ న్మోహన్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయత ఏమిటో జగన్ మోహన్‌రెడ్డి చూపారన్నారు. కులం, మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్రబా బునాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వడ్డే కవిత, పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా,వార్డు సభ్యులు వెంకటేష్ నాయక్. సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి పాటుపడుతున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం

## - క్రీడలకు సంబందించిన కిట్లను అందజేస్తున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి



క్రీడల కిట్‌లకు అందజేస్తున్న ఎంపీపీ భోగాతి మురళీమోన్‌రెడ్డి.

పామిడి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

క్రీడల అభివృద్ధికి పాడుపడుతూ క్రీడాకారుకు ప్రోత్సాహాన్ని అందిస్తూ వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయటానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుడుతోందని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తింగా సచివాలయాల పరిదిలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర" టోర్నమెంట్ సంబందించి క్రీడల కిట్లను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎంపిడిఓ ప్రభాకర్‌తో కలిసి ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఆయాపంచాయతీల కార్యదర్శులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నతోనే ప్రజాభ్యున్నతి సాధ్యం అన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తుండటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని తెలియజేస్తూ క్రీడారంగాన్ని అభివృద్ధి చేయటంలో బాగంగా క్రీడాకారులను ప్రోత్సహించటానికి 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండటం శుభపరిణామం అన్నారు. సాధించగలమన్న నమ్మకం పట్టుదల ఉంటే విజయం నీ వెంటనే నడుస్తుందన్నారు. ఒదిగున్నప్పుడు ఎదుగుదల ధరికి చేరుతుందని ఈక్రమంలో క్రమశిక్షణ అవసరమని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని క్రీడాభి వృద్ధికి పాటుపడుతూ క్రీడాకారుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. విద్యతోనే దేశా భివృద్ధి సాధ్యమవుతుందని క్రమ శిక్షణతో విద్యనభ్యశిస్తూ విద్యా ర్థులు క్రీడల్లోనూ రానించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతునన 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్‌ను పకడ్బం దీగా నిర్వహించాలని గ్రామ పంచాయతీల కార్యదర్శులను ఆదేశిస్తూ ఏ రంగంలోనైనా గెలుపోటములు సహజమేనని అందువల్ల పోటీత త్వాన్ని పెంపొందించుకుంటూ విజయాన్ని చేరుకోవాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డి శశికళ, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, నీలూరు హరినా థ్‌రెడ్డి, పామిడి ఈశ్వర్‌రెడ్డి, గ్రాపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొ న్నారు.

### సెల్‌ఫోన్ చోరీ రికవరీలో తొలిస్థానంలో అనంత పోలీసు 8వేల మొబైల్ ఫోన్లు మైలురాయి దాటింపు జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్



సెల్‌ఫోన్‌ను బాధితురాలికి అప్పగిస్తున్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, డిసెంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి

బాధితులకు చోరీకి గురైన సెల్ ఫోన్లు ముట్టజెప్పడంలో రాష్ట్రం లోనే తొలిస్థానంలో అనంత పోలీసు నిలిచిందని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలిపారు. 8వేల మొబైల్ ఫోన్లు మైలు రాయిని దాటిందన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకి గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడడం లేదన్నారు. నేడు రూ. 71 లక్షల విలువ చేసే 385 సెల్‌ఫోన్లు అందజేశామని అన్నారు. ఇప్పటి వరకు అందజేసిన మొబైల్ ఫోన్లు 8010 వరకు ఉన్నాయని, వాటి విలువ 13.13కోట్ల రూపాయలని అన్నారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కలిగిన బాక్స్ ఉంటేనే కొనాలన్నారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్లు మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిల్లులు లేకుండా సెల్ ఫోన్లు అమ్ముతామని నమ్మబలికే వ్యక్తులు, సెల్‌ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరి ంచే వారిపై పోలీసుస్టేషన్లకు లేదా ఎస్పీ 9440796800 నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.

### అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

#### 8 ద్విచక్రవాహనాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను చూపుతున్న పోలీసులు

అనంతపురం, డిసెంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్, కర్నాట క రాష్ట్రాలలో ద్విచక్రవాహనాలు దొంగలించే ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అనంతపురం సిసిఎస్ ఒన్‌టౌన్, ఉరవకొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. వీరి నుంచి 8 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కడప జిల్లా మైల వరం మండలం బాబుసానిపల్లి గ్రామానికి చెందిన గువ్వల పుల్లారెడ్డి, కడప జిల్లా పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట రమణారెడ్డిలు స్నేహితులు. వీరికి చెడు అలవాట్లు ఉన్నాయి. ఇందుకు అవసరమైన డబ్బు కోసం ద్విచక్ర వాహనాలు దొంగలించడం మొదలుపెట్టారు. రద్దీ ప్రాంతాలలో పార్కు చేసిన వాహనాలను ఎత్తుకెళ్లి తక్కువ ధరకు విక్రయించి ఆ సొమ్ముతో వీరి చెడు అలవాట్లు తీర్చుకుంటున్నారు. ఉరవకొండ, తాడిపత్రి అర్బన్, బళ్లారి, కర్నూలు ప్రాంతాలలో ద్విచక్రవాహనాలను చోరీలు చేశారు. వారిపై గతంలో కడప జిల్లా యర్రగుంట్ల, అనంతపురం నాలుగోపట్టణ, కర్నూలు జిల్లాలో పాత కేసులు ఉన్నాయి. ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సిఐ జి.టి. నాయుడు, రెడ్డప్పల ఆధ్వర్యంలో సిసిఎస్ ఎస్ఐ నాగరాజు సిబ్బంది తిరుమలేష్, ప్రవీణ్, శ్రీనివాసులు, రంజిత్, ఉరవకొండ పోలీసులు బృందంగా ఏర్పడి అరెస్టు చేశారు.

### కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణోత్సవం



ప్రత్యేక అలంకరణలో శివ పార్వతులు



శివపార్వతులకు కళ్యాణం జరిపిస్తున్న వేద పండితులు

శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చిన్న కాలువ వీధి శివాలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు, బంగారు ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ రకాల పూలమాలలతో మనోహరంగా అలంకరించి తీర్చి దిద్దారు. వేద మంత్ర పఠణాలు, మంగళవాయిద్యాలతో అర్చకులు శివాలయం బాహ్య మండపంలో కళ్యాణ వేదికపై అదిష్టింప చేశారు. సకల విఘ్నాదిపతి విఘ్నేశ పూజతో కళ్యాణ తంతు ప్రారంభించారు. వేద పండితులు నిర్ణయించిన సుమూహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగళ్యదారణ చేశారు. స్వామి అమ్మవారిల శిరస్సులతో ముత్యాల తలంబ్రాలను అర్చక వేద పండితులు వేదోత్స పఠణాల నడుమ అధ్యాత్మిక ఘట్టాలు భక్తుల జయజయ ధ్వనుల నడుమ శివపార్వతుల కళ్యాణ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన పుర వీధులు హరికృష్ణ, అనీల్, శివమాల ధారులు, శివభక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### టీచర్ ఆత్మహత్య యత్నం బాధాకరం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ముస్తూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేసే బోయ మల్లేష్ ఆదివారం మనస్తాపంతో ఆత్మహత్య యత్నంకు పాల్పడడం ఉపాధ్యాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని స్కూల్ అసిస్టెంట్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి బొల్లే రాజశేఖర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శివశంకర్, లింగమూర్తిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చాక జిపిఎస్ అమలు చేయడం, ప్రతినెలా 1వ తేదీ జీతాలు రాకపోవడం, బ్యాంకుల్లో ఇఎంఐ కట్టలేక వడ్డీ పెరగడంతో జీవితంపై విరక్తి చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని తెలిపారు.

### పోలీసు స్పందనకు 128 పిటీషన్లు



పిటీషనరుతో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, డిసెంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి

సైబర్ నేరాలపై టోల్‌ఫ్రీ నెంబరు 1930కు నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల అకౌంట్లలోకి వెళ్లిన డబ్బును తిరిగి రికవరీ అయ్యేలా చూడొచ్చని ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. సోమ వారం స్పందన సందర్భంగా 128 పిటీషన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు జరగ కుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి పిటీషనరుతో మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడారు.

### శింగనమలలో జగనన్నకు చెబుదాం

#### - తహశీల్దారు ఈశ్వరమ్మ



తహశీల్దారు ఈశ్వరమ్మ

.శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఈ నెల 13వ తేది బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తహశీల్దారు ఈశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గౌతమి, ఇతర ఉన్న తాధికారులు హాజరవుతారని, కావున మండల వ్యాప్తంగా ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే అర్జీల రూపంలో ఇవ్వాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించు కోవాలని ఆమె తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ నూర్ బాషాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుంది

## మాజీ మంత్రి పరిటాల సునీత - రాప్తాడు నియోజకవర్గ నూర్‌బాషా సాధికార ఫెడరేషన్ కమిటీ నియామకం.



పరిటాల సునీతకు పుష్పగుచ్ఛాం అందజేస్తున్న దృశ్యం.



నూర్ బాషా సాధికార ఫెడరేషన్ అధ్యక్షునికి నియమాక పత్రం అందజేస్తున్న పరిటాల సునీత.

అనంతపురం రూరల్, డిసెంబర్11ప్రభాతవార్త:
రాష్ట్రంలోని నూర్ బాషాలకు తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గ నూర్‌బాషా సాధికార ఫెడరేషన్ కమిటీని ఆమె తన క్యాంపు కార్యాలయంలో ప్రకటించారు. అధ్యక్షు లుగా అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్‌కు చెందిన డి.అల్లీఫీరా,ఉపా ధ్యాక్షులుగా గొందిరెడ్డిపల్లికి చెందిన బాబా ఫకృద్దీన్,ఆకుతోటపల్లికి చెందిన డిసి. నబీరసూల్,ప్రధాన కార్యదర్శిగా మామిళ్లపల్లికి చెందిన డి.వన్నూరప్పను ఎంపికచేశారు.అలాగే కార్య నిర్వహన కార్యదర్శులుగా ఆత్మకూరుకు చెందిన బాబయ్య,సిండికేట్‌నగర్‌కు చెందిన టీ.కుల్లాయిబాబు,ఆత్మకూరు చెందిన చిన్న సర్దార్ వలి, నియమితులయ్యారు. కార్యదర్శులుగా సిండికేట్‌నగర్‌కు చెందిన అబ్దు ల్లా, అక్కంపల్లికి చెందిన మహమ్మద్‌బాజ్జాన్,ఎన్ఆర్‌కాలనీకి చెందిన డి.సర్దార్ వలి, ఆత్మకూరుకు చెందిన డి.వన్నూరప్పను, అధికార ప్రతినిధిగా ఎన్ఆర్ కాలనీకి చెందిన పి.మహ మ్మద్ షరీఫ్‌ని,సోషయల్ మీడియా కో ఆర్డినేటర్‌గా కక్కలపల్లికి చెందినకేమ సూద్‌లను నియ మించినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని నూర్‌బాషాలకు తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత కల్పిస్తు వారి అభివృద్ధికి పాటుపడడం జరుగు తుం దని కానీ వైకాపా ప్రభుత్వం మాత్రం నూర్‌బాషాలను ఏ ఒక్కర్నీ పట్టీం చుకున్న పాపనపోలేదన్నారు. రాబోయే ఎన్నికలల్లో రాష్ట్రంలోని నూర్‌బాషాలందరు వైకాపాకు తగిన గుణ పాఠం చెప్పాలన్నారు.రాప్తాడు నియోజకవర్గంలోని నూర్ బాషాల సం క్షేమానికి,అలాగే టిడిపి కోసం పడి పనిచేయాలని రాప్తాడు నియోజకవర్గ నూర్‌బాషా సాధికార ఫెడరేషన్ కమిటీ సభ్యులకు తెలియజేసి నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,మాజీ జెడ్పీటిసి వేణుగో పాల్,మాజీ మండల కన్వీనర్ జయ కృష్ణా,అధిక సంఖ్యలో నూర్‌బాషా కులస్థులు,టిడిపి నాయ కులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రాణాలతో చెలగాటం..!

## - మహిళా కార్మికులను ఆటోలో కుక్కి తరలింపు - ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు - బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులు హెచ్చరించినా పట్టించుకోని వైనం







కెపాసిటీకి మించి ఆటోలలో కార్మికులను తరలిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త
పరిగి మండలం కాలువపల్లి వద్ద వున్న టేక్స్‌పోర్ట్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ (నిషా డిజైన్స్ గార్మెంట్స్)లో పనిచేసే కార్మికుల ప్రాణాలతో యాజ మాన్యం చెలగాటమాడుతోంది. పరిశ్రమలో పనిచేసే మహిళా కార్మికులు పరిశ్రమకు పనికి రావాలన్న పనివేళలు ముగిశాక తిరిగి వెళ్లేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయకుండా ఆటోల్లో కుక్కి తరలిస్తున్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు బస్సులు ఏర్పాటు చేయాల్సిందిగా గతంలో పరిగి తహ శీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎస్ఐలు పరిశ్రమ నిర్వాహకులకు హెచ్చరించినప్పటికి టేక్స్‌పోర్ట్ (నిషా డిజైన్స్) మాత్రం నిర్లక్ష్యం వీడలేదు. నిబంధనల మేరకు పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పరిశ్రమ యాజమాన్యం రవాణా సౌకర్యాన్ని కల్పించాలి కానీ ఇక్కడ పనిచేసే కార్మికులకు రవాణా సౌకర్యం లేదు. కార్మి కులకు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని గతంలో కార్మికులు, కార్మిక సం ఘాలు యాజమాన్యానికి సూచించినప్పటికి ఉపాధి కావాలంటే వస్తారు లేకుంటే లేదు అన్నట్లుగా పరిశ్రమ నిర్వాహకులు సమాధానం ఇచ్చినట్లు సమాచారం.
కార్మికుల పట్ల పరిశ్రమ యాజమాన్యం ఇంత నిర్లక్ష్య ంగా వ్యవ హరిస్తున్నప్పటికి లేబర్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడంలేదన్న విమర్శలు జోరుగా వున్నాయి. ఈ పరిశ్రమలో పనిచేసేది ఎక్కువ శాతం మహిళా కార్మికులే. మహిళా కార్మికుల పట్ల పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య ంగా వ్యవహరించడంపై కార్మికులు ప్రశ్నిస్తే పనిలో నుండి తొలగిస్తారని వెను కాడుతున్నారు. గతంలో ఇదే పరిశ్రమకు చెందిన వాహనం కార్మికులను తరలిస్తుండగా ప్రమాదానికి గురైంది. అప్పటికి పరిశ్రమ యాజమాన్యంలో చలనం లేదు. ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మూతపడ్డ అన్నా క్యాంటిన్... పేదల కడుపు కొట్టిన కాపు

## ...మాజీ మంత్రి కాలవ



మూతపడిన అన్నక్యాంటిన్ వద్ద సెల్ఫీ దిగుతున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:
తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటిన్ల ద్వారా పేదల ఆకలి బాధలు తీరిస్తే, వాటిని మూసేయడం ద్వారా జగన్ సర్కారు అన్నార్తుల పొట్ట కొట్టిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. తన 50వారాల సెల్ఫీ చాలెంజిలో భాగంగా పట్టణంలోని వైఎ పి ప్రభుత్వం మూసేసిన అన్నా క్యాంటిన్ వద్ద సోమవారం ఆయన 35 వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్ర బాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 223 అన్నా క్యాంటిన్లను ప్రార ంభించారన్నారు. పేద వాడికి అయిదు రూపాయలకే కడుపు నిండా అన్నం పెట్టాలనే సదాశయంతో చంద్రబాబు స్వర్గీయ నందమూరి తారకరా మారావు పేరుతో అన్నా క్యాంటిన్లను నిర్మించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల మందికి ఆహారన్నందించామన్నారు. రూ.5కే పేదల కడుపు నింపే అ న్నా క్యాంటిన్ మూసేయడానికి మనసేలా వచ్చిందని జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. అన్నా క్యాంటిన్ తొలగించడం జగన్‌రెడ్డి కక్ష పూ రిత చర్యల్లో భాగమే అవుతు ందని కాలవ తెలిపారు. గత ం లో వార్షిక బడ్జెట్‌లో రూ. 200కోట్ల ఖర్చు చేశామన్నారు. పట్టణాలకు వివిధ పనులు నిమి త్తం వచ్చే రగామీణులకు ఆకలి బాధలు తీర్చిన అన్నా క్యాంటిన్లు పేదలకు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. రాయదుర్గంలో పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్ తొలగించి సచివాలయం ప్రారంబించి, సాధించిన ప్రగతి ఎంటో చెప్పాలని ఎమ్మెల్యే కాపును నిలదీశారు. పేదల ఆకలి బాధలు వైసిపి ప్రజా ప్రతినిధులకు శాపాలుగా మారుతాయని కాలవ హెచ్చరించారు.

# నీ సంకల్పం గొప్పది

## - బసవరావును సత్కరించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



బసవరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 11 ప్రభాతవార్త
రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కోసం మరోమారు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రావాలంటూ మీరు చేస్తున్న పాదయాత్ర సంకల్పం గొప్పదని బసవరావును ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సత్కరించారు. ముఖ్య మంత్రిగా మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి రావాలని వైసీపీ ప్రభుత్వం మరో మారు రావాలంటూ ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరావు ఇడుపుల పాయ నుంచిచేపట్టిన పాదయాత్ర సోమవారం అనంతపురం నగరానికి చేరు కుంది. ఈసందర్భంగా ఆయన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి తన పాదయాత్ర గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయనను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి మంచి సంకల్పంతో చేస్తున్న పాదయాత్ర విజయవ ంతం అవుతుందని ఆకాంక్షించా రు. అంతకు మునుపు పాద యాత్ర చేస్తున్న బసవరావును ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవ ంతం మంజుళ, ఎస్సీ సెల్ నే తలు చామలూరు రాజగోపా ల్, పెన్నోభిలేసు, జెసిఎస్ క న్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, నాయకులు కుళ్లాయిస్వామి, తాని ష్‌లు కలిసి స్వాగతం పలికారు.

# జన సున్నాలకు ఎమ్మెల్యే అనంత చేసిన అభివృద్ధి ఏం తెలుసు

## - ఎన్నికల వేల కొత్త బిచ్చగాళ్లుగా వస్తున్నారు - వైసీపీ మహిళా నేతలు



మాట్లాడుతున్న వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, డిసెంబర్ 11 ప్రభాతవార్త
అనంతపురం నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేస్తున్న అ భివృద్ధి నగర ప్రజలకు తెలుసునని జన సున్నాలకు ఏం తెలుసునని వైసీ పీమహిళా నేతలు విమర్శించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, నగరాద్యక్షులురాలు కృష్ణవేణి, కారో ్పరేటర్లు దుర్గాదేవి, రాజేశ్వరిలు విలేకర్ల సమావేశాన్ని సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ఎమ్మె ల్యే అనంత వెంకటరామిరెడ్డి అభివృద్ధి చేయడం లేదని జనసేన మహిళా నాయకురాలు చేసిన విమర్శలను వారు కండించారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో అనంతపురం నగరంలో రూ.800 కోట్లతో ఎమ్మెల్యే అనంత వెం కటరామిరెడ్డి అభివృద్ధి చేస్తున్నారన్నారు. నగరంలోని ధ్రాన రహదా రుల తోపాటు అన్ని డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీలు ఎమ్మెల్యే చేసిన అభి వృద్ధి కళ్లకు కనిపిస్తోం దన్నా రు. అయితే ఎన్నికలు వస్తున్నాయని కొత్త బిచ్చగాళ్లుగా నేడు జనసేన నాయకులు నాలుగున్నరేళ్ల తర్వాత బయట కు వచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. నోటాతో పోటీ పడి నోటా కం టే తక్కువ ఓట్లు తె చ్చుకుం టున్న జనసేన నేతలు ఎమ్మె ల్యేను విమర్శించే అర్హత లేదని స్పష్టంచేశారు. ఇప్పటికైనా జనసేన నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించంచారు. సమావేశంలో మహిళా నేతలు భారతి, శోభ, అనిత, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపులేని వాహనాలపై చర్యలు తీసుకోండి..!

## మాజీ ఎమ్మెల్యే జేసీపీఆర్ నిరసన - ఎదురుదాడికి సిద్ధమన్న టీఎన్‌టీయూసీ నాయకుడు సోము



రవాణాశాఖ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే జేసీపీఆర్



మీడియాతో మాట్లాడుతున్న టీఎన్‌టీ యూసీ నాయకులు సోమశేఖర్ నాయుడు

తాడిపత్రి,డిసెంబరు11,ప్రభాతవార్తః తాడిపత్రి పట్టణంలో రవాణాశాఖ అధికారుల అనుమతి, గుర్తింపు లేకుండా యథేశ్ఛగా తిరుగుతున్న వాహ నాలను కట్టడి చేయాలని డిమాండు చేస్తూ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాక ర్‌రెడ్డి, టీఎన్‌టీయూసీ నాయ కుడు సోమశేఖర్‌నాయుడులు సోమ వారం ఆందో ళనకు దిగారు. స్థానిక రవాణాశాఖ అధికారి కార్యాల యం వద్ద నిరసన చేపట్టారు. పట్టణంలో నంబరు ప్లేట్స్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా రవాణా శాఖ అధికారులు పెడచెవిన పెడుతు న్నారని, వారు ఇలాగే వ్యవహరిస్తే ఎదురు దాడికి దిగాల్సి ఉంటుందని టీఎన్‌టీ యూసీ నాయకులు సోమశేఖర్ నాయుడు పేర్కొన్నారు. గతంలో తనపై దాడిచేసిన ప్పుడు.., ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే ఇంటి పరిసరాల్లో తిరిగే ఇలాంటి గుర్తిం పులేని వాహనాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకో వడం లేదని ఆయన ఆరోపించారు. ఈ వాహనాలపై తగిన చర్య లు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని, ఎదురుదాడికి కూడా సిద్ధం గా ఉన్నామని వారు పేర్కొన్నారు. వాహనాల తనిఖీ అధికారి రాజగో పాల్, ఎస్పై ధరణిబాబు అలాంటి వాహనాలపై రెండు రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో వారు ఆందోళన విరమించారు.

# 3వేల మైలు రాయి దాటిన సందర్భంగా సంబరాలు



కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలియజేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, డిసెంబర్ 11 ప్రభాతవార్త
తెలుగు దేశం పార్టీ యువ సారధి నారాలోకేష్ యువగళం పాదయాత్ర 3వేల కిలోమీ టర్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భ ంగా రాప్తాడు నియో జక వర్గ కేంద్రంలో మండల తేదేపా నాయకులతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత కేక్‌కట్ చేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధ్యాయుడిని పరామర్శించిన జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, డిసెంబర్ 11 ప్రభాతవార్త
ఆర్థిక కారణాలతో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఉపాధ్యాయుడు మల్లేష్‌ను జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సోమవారం పరా మర్శించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఉపాధ్యాయులు మ ల్లేష్‌ను ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బ ందిని ఆదేశించారు. ఉపాధ్యాయుడు మల్లేష్ వైఎస్ కుటుంబం అభిమాని కావడం సంతోషకరమని అధైర్య పడవద్దని అన్ని విధాలా అండగాఉంటామని భరోసా ఇచ్చారు. వారి కుటుంబీకులను పరామర్శించి జాగ్రత్తగా చూసుకోవాలని, తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. జడ్పి చైర్మన్ వెంట ఉపాధ్యాయులు అక్కులప్ప, చిదంబరన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేతిరెడ్డి విస్తృత పర్యటన



ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త
ఎమ్మెలే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం పెద్దపప్పూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా ఆయన మం డల ంలోని ముచ్చుకోట, వరదా యపల్లి గ్రామాల్లో పర్యటి ంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజల యోగక్షే మాలను అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో సమ స్యలు నెలకొని వుంటే తెలియచేస్తే వాటిని పరిష్కరించడం జరుగు తుంద న్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజ లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో అర్హులందరికి సంక్షేమ ఫలాలు - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెం బర్ 11 ప్రభాతవార్త
వైసిపి పాలనలో అర్హులం దరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నా రు. సోమవారం ఆయన పట్టణంలోని 33వవా ర్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల యోగక్షే మాలు తెలుసుకుంటూ ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రానున న్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జగన్‌పై ప్రతిపక్షాలు బురద జల్లే కార్యక్రమాలు మానుకోవాలి - ఎమ్మెల్యే డా.పివి.సిద్ధారెడ్డి



సిసిరోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి

కదిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త
రాష్ట్రాన్ని అభివృద్ధి పతం లో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రె డ్డిపై ప్రతిపక్షాలు బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నాయని, ఇది సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి తెలిపారు. సోమవారం రూరల్ మండల పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్డు నుంచి దిండమీదపల్లి, కుమ్మ రవాండ్లపల్లి వరకు 91.5 లక్షల రూపాయ లతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్లను ఎమ్మెల్యే సిద్దారెడ్డి ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాటాడుతూ.. నియోజ కవర్గ వ్యాప్తంగా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్డు సౌకర్యాన్ని కల్పించా మన్నారు. సచివాలయ పరిధిలో ఉపాధిహామీ పథకం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విపిల నిధులతో కోటి రూపాయలకుపైగా ఖర్చు చేసి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన తెలి పారు. వైకాపా ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృ ద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరుకోనలో భక్తుల సందడి



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త
కార్తీకమాసం నాల్గవ సోమవారం కావడంతో మండలంలోని ఆలూరుకోన భక్తులతో సందడిగా మారింది అధిక సంఖ్యలో భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని పత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో కోన పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజన ేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. హాజరైన భక్తులు అన్నదానసత్రంలో భోజనాలు చేశారు. ఏర్పాట్లను ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీంలు పర్యవేక్షించారు.